అక్రమ గ్రావెల్ తరలిస్తున్న వాహనాలకు జరిమానా

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాభం మండలం పోలీస్ స్టేషన్ వారు ఇచ్చిన సమాచారం మేరకు మండలంలోని అయినాడ పంచాయతీలో చెరువు వద్ద అక్రమంగా గ్రావెల్ తవ్వుతూ అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ శ్రీధర్ సదురు ప్రదేశం వద్దకు వెళ్లగా ఒక జెసిబి, రెండు ట్రాక్టర్లు, ఒక లారీ ను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం స్థానిక స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి అప్పగించారు. తాసిల్దార్ కె ఆనందరావు విచారణ జరిపి లారీ కు 25000, ట్రాక్టర్కు 10000, కాళీ ట్రాక్టర్ కు 5000 రూపాయలు ఫైన్ వేశారు.

గ్రేటర్ మేయర్ పీఠం కూటమిదే

త్వరలో లాంచనంగా మేయర్ గా పీలా శ్రీనివాస్ ఎన్నిక...

ముత్తంశెట్టి ప్రియాంక ఓటింగ్ తోనే గట్టెక్కిన అవిశ్వాస తీర్మానం



(విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం ను కూటమి కైవసం చేసుకుంది. వైసిపి పాలకవర్గంలో నాలుగేళ్లు కొనసాగిన జీవీఎంసీ మేయర్ గొలగాని వెంకటకుమారిపై ఎన్డీయే కూటమి శనివారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. 74 మంది కూటమి సభ్యులు హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటేశారు. దీంతో మేయర్ పీఠం కూటమి కైవసం చేసుకుంది. ఈ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. వామపక్ష పార్టీ సభ్యులు కూడా ఈ సమా వేశానికి హాజరు కాలేదు. 63 మంది కార్పొరేటర్లు, 11మంది ఎక్స్ అఫీషియల్ సభ్యులు హాజరు కావడంతో మ్యాజిక్ ఫిగర్ 74 చేరుకోవడంతో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ఎన్నిక నిర్వహించి అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రకటించారు. ఈ అవిశ్వాస ఎన్నికల్లో వైసీపీ నుండి ఇటీవలే రాజీనామా చేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ కుమార్తె ముత్తం శెట్టి ప్రియాంక , గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుమారుడు తిప్పల వంశీ రెడ్డి కీలకంగా మారారు. వారిద్దరూ రాకపోతే కూటమికి మ్యాజిక్ ఫిగర్ దక్కేది కాదు అని ఆ పార్టీ నేతలే బహిరంగంగా చర్చించుకున్నారు. ఆఖరి నిమిషంలో వారు కూడా క్యాంప్ రాజకీయాల కార్పొరేటర్ల బస్సులో దిగడం, అవిశ్వాస సమా వేశానికి హాజరై అవిశ్వాస ఓటింగ్ చెయ్యొత్తి జై కొట్టడంతో కూటమి నేతలు ఊపిరి పీల్చుకున్నారు. గ్రేటర్ మేయర్ ఎన్నికల్లో కీలకంగా మారిన ప్రియాంక కూటమికి ఓటేస్తుందని ఎవరు ఊహించలేదు. నాలుగు నెలల క్రితమే అవంతి శ్రీనివాస్ వైసీపీకి రాజీనామా చేసినప్పటికీ ఏ పార్టీలో చేరలేదు. తాజాగా ఆమె కుమార్తె ప్రియాంక రెండు రోజుల క్రితం వైసీపీకి రాజీనామా చేశారు. ఇంతలోనే కూటమికి మద్దతు కలపడంతో అవిశ్వాస పరీక్షలో కూటమి గట్టెక్కిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

జీవీఎంసీలో మొత్తంగా 97 మంది కార్పొరేటర్లు ఉండగా మరో 14 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యులతో కలుపుకొని మొత్తం 111 మంది ఓటు హక్కు కలిగి ఉన్నప్పటికీ , శనివారం జరిగిన అవిశ్వాస సమావేశానికి 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యులు హాజరయ్యారు. గత 15 రోజులుగా క్యాంప్ రాజకీయాలు నిర్వహించి శనివారం అర్ధరాత్రి మలేషియా నుంచి చేరుకున్న కూటమి కార్పొరేటర్లు అందర్నీ ఓ హోటల్లో భద్రంగా ఉంచి ఉదయం 11 గంటలకు ప్రత్యేక బస్సులు జీవీఎంసీ కార్యాలయం పోర్చుకోవద్ద దించి అందర్నీ కౌన్సిల్ సమావేశం మందిరంలోకి ఎమ్మెల్యేలు దగ్గరుండి తీసుకువెళ్లన పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, కొండతాల రామకృష్ణ, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు క్రియాశీలక పాత్ర పోషించి వైసీపీ నుండి పలువురు కార్పొరేటర్ లను కూటమి కి మద్దతిచ్చేలా వ్యూహాలు సిద్ధం చేశారు. 27 మంది వైసిపి కార్పొరేటర్లు కూటమి పార్టీలైన టిడిపి బిజెపి జనసేన లో చేరి కూటమి అవిశ్వాస తీర్మానం కు తెలిపి వైసిపి విప్ ను ధిక్కరించడంతో ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా విశాఖపట్నం ఎంపీ ఎం శ్రీ భరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్ బాబు, పి . గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు , పల్లా శ్రీనివాసరావు తోపాటు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవ రావు హాజరయ్యారు.

మీడియాకు నో ఎంట్రీ...

పత్రిక స్వేచ్ఛకు విఘాతం కలిగించేలా మీడియాకి నో ఎంట్రీ బోర్డు పెట్టి, జీవీఎంసీ మేయర్ అవిశ్వాస ప్రత్యేక సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించుకోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఓటమి భయంతోనే కూటమి ప్రభుత్వం కార్పొరేటర్లు కు గాలం వేసి, క్యాంప్ రాజకీయాలు నడిపి , అధికారులను తమకు అనుకూలంగా అవిశ్వాస ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించు కోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. జీవీఎంసీ కార్యాలయం చుట్టూ వందలాది మంది పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, కార్యాలయం గేట్లన్నీ వేసి, సామాన్య ప్రజలను ఉద్యోగులను సైతం కార్యాలయంలోకి అనుమతించ కుండా చేశారు. గదులు బంధించి అధికార బలం తో అవిశ్వాస ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించా కోవడం, మీడియా కు కూడా అనుమతి లేకుండా గుట్టుచప్పుడు గా అవిశ్వాస బలం పై లెక్కలు వేయడం విడ్డూరంగా ఉందని తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. కార్పొరేటర్లు చేజారి పోతారని భయంతోనే క్యాంప్ రాజకీయాల బస్సులో ఎమ్మెల్యేలు ఎంపీలు జీవీఎంసీ కార్యాలయం లోపల పోర్టుకు వద్ద వరకు తీసుకువచ్చి సభ్యులను సమావేశ మందిరంలోకి పంపడంతోనే కూటమికున్న బలమెంతో అర్థమవుతుందని విపక్షాలు ఆరోపించాయి.

విప్ ధిక్కరించి కూటమి అవిశ్వాసానికి ఓటేసిన 27 వైసీపీ కార్పొరేటర్ల సభ్యత్వం రద్దు చేయండి

కలెక్టర్ కు వైసిపి నేతలు వినతి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : వైఎస్ఆర్సిపి సభ్యులకు విప్ జారీ చేసిన ప్రొసీడింగ్స్ ను ఎన్నికల అధికారికి వైఎస్ఆర్సిపి నేతలు తైనాల విజయ్ కుమార్, పల్లా దుర్గా రావు తెలియజేశారు. శనివారం అవిశ్వాస ప్రత్యేక సమావేశంలో ఓటేసిన వైసిపి అభ్యర్థుల వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జీవీఎంసీ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అవిశ్వాసానికి ఎవరు అనుకూలంగా ఓటు వేశారు వ్యతిరేకంగా పోటీ వేశారో తమకు తెలియజేయాలని వైఎస్ఆర్సిపి నేతలు కోరారు. 27 మంది సభ్యులకు విప్ జారీ చేసినట్టు ఇన్చార్జ్ కమిషనర్ కు వైసిపి విప్ తైనాల విజయ్ కుమార్ తెలియజేశారు. వైసిపి గుర్తుపై గెలిచి విప్ దిక్కరించినట్టు 27 మంది పేర్లు విప్ కాపీని ఇన్చార్జి కమిషనర్ గా ఉన్న జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు తైనాల విజయ్ కుమార్ తెలియజేశారు. రూల్ 9(డి) ఆఫ్ జీవీఎంసీ మోషన్ ఆఫ్ నో కాన్ఫిడెన్స్ ఇన్ మేయర్ రూల్స్ - 2008 ప్రకారం ఇన్చార్జ్ కమిషనర్ ప్రొసీడింగ్ ఆఫీసర్ కు విప్ తైనాల విజయ్ కుమార్ అందజేశారు. చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

చంద్రబాబు గుండెల్లో నా స్థానం సుస్థిరం

సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్

విశాలాంధ్ర -విశాఖ సిటీ : తెలుగు శక్తి ఆధ్వర్యంలో ముందస్తుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. దస్పల్ల హోటల్లో నిర్వహించిన ఈ వేడుకల్లో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కార్యకర్తలు అభిమానుల మధ్యలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గుండెల్లో నా స్థానం సుస్థిరంగా ఉందన్నారు. మంచి పరిపాలన దక్షతను కలిగి ఉన్న ఆయన పూర్తి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలనను అందించగల సమర్థత నారా చంద్రబాబు నాయుడు కు మాత్రమే ఉందన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఏనాడూ పదవుల కోసం ఆశించలేదని, ఏ పదవి లేకపోయినప్పటికీ గత వైసిపి ప్రజా కంటక పాలనను వ్యతిరేకిస్తూ ప్రజల తరపున పోరాటం చేశానని తెలిపారు. గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర మాట్లాడుతూ బి.వి.రామ్ తనకు గడచిన పది సంవత్సరాలుగా తెలుసునన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా పోరాటం చేస్తారని తెలిపారు. జీవీఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని ఒకరోజు ముందుగానే నిర్వహిం చడం అభినందనీయం అన్నారు. ఏదిఏమైనా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ తనదైన ముద్ర బి.వి.రామ్ వేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేగి రాధాకృష్ణ, బి.దన్వి, దువ్వాడ లక్ష్మీ భార్గవి, జి.వీరభద్రరావు, యు.కుర్మారావు, పులి వెంకటరెడ్డి, ఆర్.వి.వి. సత్యనారాయణ, పీ.వీ.వసంతరావు, గొంప ధర్మారావు అధిక సంఖ్యలో యువత, మహిళలు పాల్గొన్నారు.

మేజిక్ ఫిగర్ క్రాస్ చేసిన 74వ ఓటు ప్రియాంక దే...

కూటమి పరీక్షకు ఊపిరి ఆమెదే....

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ నగర మేయర్ పై కూటమి ప్రజా ప్రతినిధులు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో 74 మంది మద్దతు తెలాల్సి ఉంది. అనేకమంది వైసీపీ కార్పొరేటర్లు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల తర్వాత పార్టీ ఫిరాయించారు. వార్డులో వారి పలుకుబడి దందా కొనసాగాలంటే అధికార పార్టీలో కొనసాగాలన్న ఆలోచనతో అనేకమంది పార్టీ మారిన నేపథ్యంలో తాజాగా కూటమి ప్రభుత్వం గ్రేటర్ మేయర్ పీఠాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని అవిశ్వాస తీర్మానానికి తెరలేపింది. గత 15 రోజులుగా క్యాంప్ రాజకీయాలు నిర్వహించినప్పటికీ మ్యాజిక్ ఫిగర్ 74 చేరడానికి నాన్న తంటాలు పడాల్సి వచ్చింది. వామపక్ష కార్పొరేటర్లను సైతం ప్రలోభ పెట్టడానికి ప్రయత్నం చేసినప్పటికీ , సిపిఐ, సిపిఎం కార్పొరేటర్లు ఇద్దరు ఉమ్మడిగా తాము ఈ అవిశ్వాసానికి మద్దతు తెలియజేయడం లేదని, తమ హాజరు కావడం లేదని ప్రకటన చేయడంతో కంగుతిన్న కూటమి ప్రజా ప్రతినిధులు వైసిపి కార్పొరేటర్ల కోసం నాన పాట్లు పడ్డారు. మాజీ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు కుమార్తె ప్రియాంక 6వార్డు కార్పొరేటర్ గా ఆమె రెండు రోజుల క్రితమే వైసీపీ పార్టీకి రాజీనామా చేయడం శనివారం అవిశ్వాస పరీక్షలు ఆమె కూటమి కి మద్దతుగా ఓటేయడం, 74 వ మ్యాజిక్ ఫిగర్ ఓటుగా నమోదు కావడంతో కూటమి అవిశ్వాస పరీక్షలో ప్రియాంక ఓ ఆయుధంగా మారడంతో కూటమినేతలంతా ఊపిరి పీల్చుకున్నారు.

పీహెచ్.డి ప్రవేశాల కోసం గీతం ఆన్‌లైన్ పరీక్ష

స్కాలర్లకు నెలవారీ ఫెలోషిప్

విశాలాంధ్ర-మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2025-2026 విద్యాసంవత్సరానికి సంబంధించి పీహెచ్.డి ప్రవేశ ప్రక్రియ లో భాగంగా విశాఖపట్నం, హైదరాబాద్ మరియు బెంగళూరు గీతం ప్రాంగణాలలో ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్ & సోషల్ సైన్సెస్, ఫార్మసీ, లా, ఆర్కిటెక్చర్ మరియు పబ్లిక్ పాలసీ వంటి విభిన్న విభాగాలలో పీహెచ్.డి ప్రవేశాలకు గాను, 2025 మే 25న ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షను నిర్వహించనుందని గీతం రీసర్చ్ మరియు డెవలప్మెంట్ సెల్ డైరెక్టర్ డా. సత్యనారాయణ వి.నందూరి తెలియజేశారు. ఫార్మసీ విభాగానికి సంబంధించి ప్రత్యేక ప్రవేశ పరీక్ష వేరుగా జూన్ 1న నిర్వహిస్తామన్నారు. ప్రవేశ పరీక్ష తరువాత ఇంటర్వ్యూలు 2025 జూన్ 5 నుండి జూన్ 20 వరకు నిర్వహిస్తామని, ఇంటర్వ్యూలు పూర్తయ్యాక ప్రతిభ ఆధారంగా ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామన్నారు. నాణ్యమైన పరిశోధనను ప్రోత్సహించే దిశగా, గీతం నెలవారీగా ?33,000/- ఫెలోషిప్‌ను పీహెచ్.డి స్కాలర్లకు అందిస్తుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అధికారిక రీసెర్చ్ అడ్మిషన్ పోర్టల్ https://researchadmissions.gitam.edu సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పూర్తిచేయాలని, పూర్తి వివరాలతో దరఖాస్తులను 2025 మే 12 లోగా ఆన్‌లైన్‌లో సమర్పించాల్సిందిగా సూచించారు.

నేను సైతం స్వచ్ ఆంధ్రాలో...

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నేడు సింహగిరి పై స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా మూడవ శనివారం రాజగోపురం ఎదురుగా , నక్షత్రవనం వివిధ ప్రాంతాల్లో ఆలయ సిబ్బందితో కలిసి ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి కె.సుబ్బారావు. శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం ఉద్యోగులందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిదప స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్ర పరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ.. నా తోటి వారికి కూడ స్వచ్ఛత కొరకు తడి చెత్త పొడి చెత్త వేరు చెయ్యటం పై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి ప్రమాణం చేస్తు ఆలయ ఉద్యోగులు, శానిటరీ విభాగం ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డి ఇ ఓ ఎస్.రాధా ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి నక్కాన ఆనంద్ కుమార్, డి ఈ హరిరాజు శానిటరీ పర్యవేక్షణ అధికారిని రాజ్యలక్ష్మి ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు అవసరం

విశాలాంధ్ర-మల్కాపురం: ఎలక్ట్రానిక్ వ్యర్థాలైన పాడైపోయిన కంప్యూటర్లు, ఫోన్లు, బ్యాటరీలు, ప్రింటర్లు, వాషింగ్ మెషిన్లు మొదలైనవి పర్యావరణానికి ఎంతో హానికరం అని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురంలోని ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల సీసం, పాదరసం మొదలైన ప్రమాదకర పదార్థాలు భూమిలో కలిసి నేల, నీరు కలుషితం అవుతున్నాయని, ఇవి మానవ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఈ పదార్థాల వల్ల నరాలకు సంబంధించిన, మూత్రపిండాలకు సంబంధించిన అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని, ఇవి చివరకు క్యాన్సర్ కు కూడా దారి తీస్తున్నాయని అన్నారు. వీటిని తొలగించడానికి ప్రజలంతా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తీసుకునే కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రీసైక్లింగ్ యూనిట్ లను ప్రారంభించాలని అన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం వాలంటీర్లు స్థానిక పెద్దలు గ్రంథాలయాన్ని, పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను భాగ్యలక్ష్మి అందరిచే చేయించారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో అధ్యాపకులు డి.మను ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి విద్యార్థినులను చైతన్యపరిచారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయదేవి,ఇతర ప్రోగ్రాం అధికారులు అంజలీదేవి, నదియా , సంధ్య , సిస్టర్ సుగంధి ఇతర అధ్యాపకులు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

అరాచక పాలన నుంచి విశాఖకు విముక్తి....



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : మేయర్ పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో 4 ఏళ్ల వైసీపీ అవినీతి, అరాచక పాలన నుంచి విశాఖకు విముక్తి లభించిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అధికార మదంతో జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ సాగించిన దౌర్జన్యాన్ని, దారుణాలను ప్రజలెవరూ మర్చిపోలేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నగరాన్ని అభివృద్ధి బాట పట్టిస్తాం మని , ప్రజారంజక పాలన అందించి జీవీఎంసీని రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతాం అన్నారు. వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా, ఏకతాటిపై నిలిచి అవిశ్వాస తీర్మానాన్ని గెలిపించిన కూటమి కార్పొరేటర్లకు, నాయకులకు అభినందనలు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న 95 వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసను ప్రత్యేకంగా అభినందించారు.

అక్రమాలు బయటపడతాయానే గోశాలపై రాజకీయాలు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర-భీమిలి : వైసిపి ఐదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలతో పంది కొక్కులా మేసి ఎక్కడ వారు చేసిన పాపాలు బయట పడతాయోనని వైకాపా నాయకులు నటవిశ్వరూపం చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విమర్శిం చారు. టిటిడిలో గోశాలపై జరుగుతున్న వైకాపా ఆరోపణలపై గంటా నూకరాజు స్పందించారు. అక్కడ, ఇక్కడ అని కాకుండా సర్వం దోచుకొని గత ఐదేళ్లు ఎన్నో పాపాలను మూటకట్టుకున్న మీరు కూటమి ప్రభుత్వంపై, పవిత్ర టిటిడి పాలకమండలిపై విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో గోశాలలు లేకుండానే దాణా కొనుగోలు చేసామని కోట్ల రూపాయలు మెక్కిన విషయం బయటకు వస్తుందనే భయంతోనే ఈ రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. పశువులకు నాశిరకం దాణా, నాశిరకం మందులు వాడిన ఘనత వైకాపా వారికే చెల్లుతుందని అన్నారు. నాశిరకం దాణా, మందులు వాడిన పాపానికి పదుల సంఖ్యలో గోవులు మరణిస్తే కనీసం విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారిని కూడా లోపలికి రాకుండా అడ్డుకున్న నాటి టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఈ విషయాలు ఎక్కడ బయటపడతాయోనని ముందుగా ప్లాన్ ప్రకారం నటవిశ్వరూపం చూపిస్తున్న మీకు ఎటువంటి అవార్డులు ఇవ్వాలో తెలియడం లేదని అన్నారు. వయసు పైబడిన గోవులు మరణిస్తే వాటిపై రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. సాక్షాత్తు దేవుని ప్రీతిపరమైన లడ్డూలో కలిపిన నెయ్యి విషయంలో కూడా అక్రమాలు చేసిన ఘనత వైకాపా వారికే చెల్లిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని దేవాలయాలు ప్రక్షాలన చేస్తున్నారని అన్నారు. పూర్వవైభవం తీసుకొచ్చే పనిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని అన్నారు. మీరెన్ని నాటకాలు ఆడినా తప్పు చేసిన వారిని వదిలిపెట్టరని ఎంతటి వారికైనా శిక్ష పడతాదని గంటా నూకరాజు హెచ్చరించారు.

జాతీయ స్థాయి ఘట్కా పోటీలకు ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు

విశాలాంధ్ర-ఆనందపురం: నెల 24 నుండి 26 వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి ఘట్కా పోటీలలో ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ నుండి 9 మంది విద్యార్థులు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున మన విశాఖపట్నం జిల్లా నుండి ఎంపిక అయ్యారు. ఢిల్లీ వెళ్ళటానికి బయలుదేరుతున్న సందర్భం గా శ్రీ వెంకట్ విద్యా పీఠ్ చైర్మన్ శ్రీ రొంగలి వెంకటేశ్వర రావు , ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ ఘట్కా కోచ్ శ్రీ లెంక అప్పల రాము , టీమ్ మేనేజర్ గవర ఈశ్వరరావు , ఎంపికైన స్టూడెంట్స్ ను అభినందించారు. శ్రీ వెంకట్ విద్యాపీఠ్ చైర్మన్ మాట్లాడుతూ ఎంపికైన స్టూడెంట్స్ జాతీయస్థాయి ఘట్కా పోటీలలో పాల్గొని విజయం సాధించి మన రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కోరారు.

విశాఖ పోలీసుల రికవరీ మేళా

విశాలాంధ్ర-విశాఖ క్రైమ్: విశాఖ సిటీ పోలీస్ కమిషనరేట్లో మార్చి నెల రికవరీ మేళాను నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రాత బాగ్చి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖలో 130 దొంగతనాలు జూన్ నెలలో చోటు చేసుకున్నాయని, ఆ కేసులలో రూ.95,40,793 విలువగల సొత్తును దోచుకుని వెళ్లారని తెలిపారు. వాటిలో 85 కేసులను ఛేదించామన్నారు. రూ.48,00,000/ విలువైన 320 మొబైల్ ఫోన్లు, రికవరీ చేశామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కమిషనర్ , క్రైమ్ డిసిపి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ లో సత్తా చాటిన ఇంటర్ విద్యార్థులు...

విశాలాంధ్ర-ఆనందపురం : మండలంలోనే లతేరు కస్తూరిబా గాంధీ పాఠశాల గ్రామంలో ఉన్న పాఠశాలను శనివారం శ్రీ మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి భవిష్యత్ తరాలకు విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని, చదువుకున్న విద్యార్థులకు తమ వంతుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లోడగల రాజేశ్వరి రమణ, ప్రిన్సిపల్ సత్య లావణ్య, నాయకులు బమ్మిడి తారక్, కోరాడ వైకుంఠం, మరుపల్లి జ్ఞానేశ్వర్, ఏం సి చైర్మన్ శివాజీ, వైస్ చైర్మన్ మంగప్పన్న, ఫౌండేషన్ సభ్యులు సురేష్ కుమార్, అక్కిరెడ్డి దేవుడు బాబు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-భీమిలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతంగా , ప్రతి నెల , మూడవ శనివారం రాష్ట్రం అంతటా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మం లో భాగంగా, ఎలెక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ కోసం ప్రజలకు మరియు షాప్ యజమానులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమానికి శానిటరీ ఇన్స్పెక్టర్ బి ఎం నాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్ సూరిబాబు, ఏ పి డి దొర, శానిటరీ సెక్రెటరీస్ మరియు . ఆర్ పి లు, వర్తక వ్యాపారులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కేఎంఆర్ విద్యార్థుల ప్రతిభ

జాతీయస్థాయిలో ర్యాంకులు కైవసం

విశాలాంధ్ర-విశాఖపట్నం: స్థానిక కేఎంఆర్ కాలేజీ, విద్యార్థులు 2025వ సంవత్సరం జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కెఎంఆర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జాతీయస్థాయిలో విజయ దుందుభి మోగించారు. చొక్కాకుల. ధనుంజయ నాయుడు 88, బొమ్మన.పూర్ణనంద్ 233, మండపల్లి. సాయి ఆదిత్య-335, కింతలి. రేష్మా-351, పాగిరి. రోహిత్- 903, రౌతు. షణ్ముఖేశ్వరరావు -1017, సుంకరి. వైభవ్1237, కింజరాపు. లలిత్ సాయి1523, రే ల్లా. రాకేష్-1609, జన్ని.యస్వంత్ కుమార్ 1952, ఆల్ ఇండియా ర్యాంక్స్ సాధించారు. ఉత్తరాంధ్రలో అత్యధిక అత్యుత్తమ ఫలితాలును సాధించిన పై విద్యార్థులకు, వాళ్ళ తల్లితండ్రులకు అధ్యాపకులకు కేఎంఆర్ విద్యాసంస్థలు డీన్స్ వై. రాంప్రసాద్, బి. అజయ్ కుమార్, డిజియం వై. వెంకటరమణ అభినందనలు తెలియజేశారు.

నాలుగేళ్ల మేయర్ పదవి సంతృప్తినిచ్చింది ...

- సహకరించిన విశాఖ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు.
- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: మహా విశాఖ నగరపాలక సంస్థకు నాలుగు సంవత్సరాల పాటు మేయర్ గా పదవిని బాధ్యతతో నిర్వర్తించినందుకు, విశాఖ నగర ప్రజలకు సేవలను, సంక్షేమ పథకాలను అందించినందుకు, మౌలిక సదుపాయాలను కల్పించినందుకు చాలా సంతృప్తినిచ్చిందని , సహకరించిన విశాఖ నగర ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలును విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, పార్టీలకు అతీతంగా ప్రతి కార్పొరేటర్ కు సమదృష్టితో మనస్ఫూర్తిగా నిధులు కేటాయిస్తూ విశాఖ అభివృద్ధికి కృషి చేశానని, ఈ 4 సంవత్సరాలలో ఎంతో జటిలమైన సమస్యలను పరిష్కరించామని , కరోనా వ్యాప్తి సమయంలో ప్రజలకు అండగా ఉంటూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపామన్నారు.ముఖ్యంగా అడివి వరం నుండి గోశాల రోడ్డు, జగదాంబ నుండి పూర్ణ మార్కెట్ పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లు, "బస్ బే" లు, జంక్షన్ల అభివృద్ధి మొదలైనవి చేపట్టడం జరిగిందని. నేడు నాకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతి కార్పొరేటర్ కు తెలుసని వారికి నిధులు కేటాయింపులో ఎటువంటి వివక్షతను చూపలేదని అలాగే నాలుగు సంవత్సరాల ఒక నెలపాటు మేయర్ క్యాంప్ కార్యాలయం నా సొంత భవనాన్ని వినియోగించుకున్నందున కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని , అలాగే విశాఖ నగరం మరో ఢిల్లీ కాకూడదని ఉద్దేశంతో విశాఖ నగరం కాలుష్యానికి గురికాకుండా, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావిస్తూ ప్రతి సోమవారం తమ సొంత వాహనాన్ని వదిలి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ కి రావడంతో పాటు జీవీఎంసీ ఉద్యోగులను కూడా వారి వాహనాలను వదిలి వచ్చేలా అవగాహన కల్పించామన్నారు. జీవీఎంసీ మేయర్ గా తమ క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ ఏర్పాటుచేసిన ప్రతి వస్తువును తిరిగి జీవీఎంసీకి అప్పజెప్పడం జరుగుతుందని ఆమె తెలిపారు. విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తూ,నగర ప్రజలకు ఎన్నో సేవలను అందించిన సంతృప్తిని ఆశ్వాదించే భాగ్యానికి నోచుకోకుండా , అన్ని వార్డుల్లో కార్పొరేటర్లకు వార్డు అభివృద్ధి పనులను మేయర్ గా మంజూరు చేసిన నాకు నేడు మేయరు పై అవిశ్వాస తీర్మానం పెట్టిన తీరు ఎంతో కలచి వేసిందని, ఆవేదనకు లోనయ్యానని ఆమె విషాదాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో యాదవ కులానికి చెందిన బీసీ మహిళనైన నేను విశాఖ నగర మేయర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు నాలుగు వసంతాల కాలంలో విశాఖ అభివృద్ధిలో భాగస్వామ్యమై నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశానని, దేశంలోనే విశాఖ నగరం గర్వించేలా స్వచ్ఛ సర్వేక్షన్ లో ఎన్నో ర్యాంకులు సాధించామని అందుకు ఇప్పటివరకు సహకరించిన నగర ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు పార్టీ పెద్దలకు మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వారికి, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ వారికి,మాజీ శాసనసభ్యులు కర్ణం ధర్మశ్రీ వారికి, కురసాల కన్నబాబు కి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, రిపోర్టర్లకు, కెమెరామెన్లకు, మరీ ముఖ్యంగా నా విశాఖ నగర ప్రజలుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతూ మేయర్ గా సెలవు తీసు కుంటున్నాని నగర మేయర్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి : 2
ఆదివారం 20, ఏప్రిల్, 2025

స్కూలు విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్

విశాలాంధ్ర-భీమిలి : భీమిలి పండిట్ నెహ్రూ జీవీఎంసీ హై స్కూల్‌లో అన్ని డెంటల్ కాలేజ్ హౌస్ సర్జన్ స్టూడెంట్స్ 6 నుండి టెన్త్ చదువుతున్న విద్యార్థులకు దంతా సంరక్షణ గురించి మరియు డెంటల్ క్యాబిటీస్ ఉన్న విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ చేయడం జరిగింది సుమారు 46 మంది విద్యార్థులు డెంటల్ ప్రాబ్లమ్స్ తో బాధపడుతున్నట్లుగా ఈ స్క్రీనింగ్ టెస్ట్ లో గుర్తించడం జరిగింది వారికి తదుపరి చికిత్స నిమిత్తం మంగళవారం అనగా 22 న డెంటల్ కాలేజ్ నందు వాళ్ల పేరెంట్స్ అంగీకారంతో ఫాదర్ ఇన్వెస్టిగేషన్ చేయడం జరుగుతుందని టీమ్ ఆఫ్ డాక్టర్స్ ఎవరైతే స్క్రీనింగ్ టెస్ట్ చేశారో వాళ్లు తెలియజేయడం జరిగింది ఇందులో పాల్గొన్న వాళ్లు డాక్టర్ జె మోనిష డా. జి అనూష డాక్టర్ జె మౌక్తిక డాక్టర్ సిరి డాక్టర్ జి . పి మహేశ్వరి డాక్టర్ కే యువన సౌమ్య పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని శివరాణి ఎంఈఓ 2 జయప్రద సందర్శించారు అలాగే స్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీమతిని తిరుమల శ్రీదేవి మరియు పాఠశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

శాంతి భద్రతలపై యువతకు అవగాహన కల్పించిన పెందుర్తి పోలీసులు

విశాలాంధ్ర-పెందుర్తి: పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు లు యువతకు శాంతి భద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. శనివారం పోలీసులకు అందిన సమాచారంతో పాపయ్యరాజుపాలెం గ్రామంలోని నూకాలమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో, కొంత మంది యువకులు గుంపులుగా చేరి శాంతి భద్రతలకు భంగం కలిగించే పరిస్థితులు నెలకొనవచ్చునని గుర్తించారు. ఈ నేపథ్యంలో సబ్ ఇన్‌స్పెక్టర్ కే. దేవుడు నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి యువతతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువతకు చట్టపరమైన పరిధులు, భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. గుంపులుగా తిరగడం వల్ల ఏర్పడే భయభ్రాంతులు, ప్రజలలో కలిగే అసౌకర్యం, శాంతి భద్రతలకు వచ్చే ముప్పు గురించి వివరించారు. యువతను సమాజ హితం కోసం చట్టపరమైన మార్గంలో నడవాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీసులకు ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, అశాంతిని నివారించేందుకు అవసరమైన ప్రతీ చర్య తీసుకుంటామని సిఐ సతీష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో పలు గ్రామాల్లో కొనసాగుతాయని, యువతను చట్టబద్ధంగా నడిపించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ..

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్ప్రైజ్ కార్డన్ సెర్చ్

విశాలాంధ్ర-పెందుర్తి : పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో సిఐ కె.వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సర్ప్రైజ్ కార్డెన్ సర్చ్ నిర్వహించారు. శనివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ద్రోణం రాజు నగర్ రెల్లి కాలనీ ప్రాంతాలలో సర్ప్రైజ్ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నివాసాల లోపల చుట్టుపక్కల సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. సరైన రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రాలు లేని ఆరు వాహనాలను సీజ్ చేసారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ రకమైన సడెన్ తనిఖీల ద్వారా అసాంఘిక శక్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులు భయపడతారని, ప్రజల్లో భద్రతా భావన పెరిగేలా ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి తనిఖీలు పునరావృతం అవుతాయనీ, ప్రజల సహకారంతో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందనీ తెలియజేసారు. పోలీస్ చర్యలను ప్రశంసించిన స్థానిక ప్రజలు ఇటువంటి తనిఖీలను తరచూ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసుల కృషిని అభినందించారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి : సిటూ

విశాలాంధ్ర-పెందుర్తి: గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిం దని టిడిపి అధికారంలోకి వస్తే వెంటనే భవన నిర్మాణ కార్మి కుల సంక్షేమబోర్డుని పునరుద్ధ రిస్తామని కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న పవన్ కళ్యాణ్, చంద్రబాబునాయుడు మీడియా సాక్షిగా హామీఇచ్చి తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా పొందుపర్చారని, కూటమి ప్రభుత్వం అధికారానికివచ్చి సంవత్సరం కావస్తున్నా, నేటికీహామీ అమలుకు ప్రభుత్వం పూనుకోలేదని సిఐటియు నాయకులు ఆక్షేపించారు. భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ అమలుచెయ్యాలని, బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 24న జివియంసి గాంధీ విగ్రహం వద్ద జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరు కావాలని విశాఖజిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సమీపంలోని కార్మిక నగర్ లో నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి వెంకటరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం ఉండాలని సిఐటియు నాయకత్వంలో అనేక సం"లు కార్మికులు దేశవ్యాప్తంగా పోరాడారని, పార్లమెంట్లో అప్పటి సిపిఎం పార్టీ ఎంపీలు కార్మికుల పోరాటానికి అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. పార్లమెంట్లో అప్పటి ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసి భవననిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం చేయించడంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి జగన్ జోన్ నాయకులు బి మహేష్ ప్రభుదేవా రాజు మహిళా సంఘం జిల్లా నాయకులు బి రమణ, పెందుర్తి జోన్ కార్యదర్శి కే అప్పలనాయుడు బిల్డింగ్ వర్కర్స్ పాల్గొన్నారు.

కూచిపూడి లో 'లిపికా రెడ్డి' బి హైగ్రేడ్

సర్టిఫికెట్ ప్రధానం చేసిన దూరదర్శన్ కేంద్రం

విశాలాంధ్ర-విశాఖ సిటీ : ఆమె గాత్రం సుస్వరాల అమృత కలశం. ఆమె నాట్యం నయనానంద భరితం. కోకిలమ్మను మురిపించిన గానం.. మయూరాన్ని తలపించిన నృత్యం ఆమె సొంతం. నగరానికి చెందిన ఈ "రాగాల మయూరం" సంగీత, నృత్య కళలకు మకుటాయమానం. దేశ విదేశాల్లో వందలాది ప్రదర్శనలు చేసి ప్రముఖుల మన్ననలు అందుకున్న "కె.పి. లిపికా రెడ్డి" కూచిపూడి నృత్యంలో దూరదర్శన్ నుంచి బి హైగ్రేడ్ సర్టిఫికెట్ పొందారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు, కళా సంస్థలు లిపికా రెడ్డిని అభినందనలతో ముంచెత్తారు. ఎన్నో సత్కారాలు, పురస్కారాలు పొందిన ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

లిపికా రెడ్డి సంగీత, నృత్య ప్రస్థానం

మెకానికల్ ఇంజనీరింగ్ లో ఎంటెక్ పూర్తి చేసిన లిపికా రెడ్డి ప్రస్తుతం గీతం యూనివర్సిటీలో మెకానికల్ విభాగంలో పి హెచ్ డి చేస్తున్నారు. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో కూచిపూడి విభాగంలో సర్టిఫికెట్, డిప్లమా అందుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ సంగీత కళాశాలలో కర్ణాటక సంగీతంలో డిప్లమా పొందారు. దేశ, విదేశాల్లో 1500కు పైగా నృత్య ప్రదర్శనలు చేసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో 150కి పైగా పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు.

అక్షయ తృతీయ సందర్భంగా కీర్తిలాల్స్ లో ప్రత్యేక ఆఫర్లు

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్ ఈ అక్షయ తృతీయ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ఉత్తేజకరమైన కొత్త ఆఫర్లతో ముందుకొచ్చిందని కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ చెప్పారు. ఇప్పటి నుండి అక్షయ తృతీయ వరకు, వినియోగదారులు వజ్రాభరణాలపై క్యారెట్ కు రూ.20,000 తగ్గింపు పొందవచ్చన్నారు. అక్షయ తృతీయ కొత్త ఆరంభాలకు, ముఖ్యంగా బంగారు వజ్రాల ఆభరణాల కొనుగోలుకు శుభదాయకమైన రోజుగా పరిగణించబడుతుందన్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత అర్థవంతంగా మార్చేందుకు, కీర్తిలాల్స్ వద్ద అత్యుత్తమ సహజ వజ్రాల సేకరణలపై సాటిలేని పొదుపులను అందించేందుకు తాము రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆభరణంతో నాణ్యత, హస్తకళ, మరియు వినియోగదారులకు అందించాలన్నదే కీర్తిలాల్స్ కట్టుబాటు, ఈ పండుగ సీజన్లో ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులకు అందించగలగడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ అన్ని కీర్తిలాల్స్ స్టోర్లలో వారి అధికారిక వెబ్సైట్ లో అందుబాటులో ఉందన్నారు. దీని ద్వారా వినియోగదారులు విలువైన బంగారు, వజ్రాల ఆభరణాల్లో పెట్టుబడి పెట్టుతూ అక్షయ తృతీయ పండుగను ప్రత్యేకంగా జరుపుకునే అవకాశం పొందుతున్నారని చెప్పారు.

గెలాక్సీ ఎం56 5జి ని విడుదల చేసిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, నేడు తమ విభాగంలోనే అత్యంత సన్నని స్మార్ట్‌ఫోన్ అయిన గెలాక్సీ ఎం 56 5జి ని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రసిద్ధ గెలాక్సీ ఎం సిరీస్‌కి తాజాగా జోడించిన ఈ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు ముందు మరియు వెనుక రెండింటిలోనూ గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ రక్షణ, ఓఐఎస్ తో కూడిన 50ఎంపి ట్రిపుల్ కెమెరా మరియు 12 ఎంపి ఫ్రంట్ హెచ్ డి ఆర్ కెమెరా మరియు అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలతో ఉన్నతమైన స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. అర్థవంతమైన ఆవిష్కరణలను అందించడంలో మా అచంచలమైన నిబద్ధతలో భాగంగా, మేము గెలాక్సీ ఎం56 5జి ని విడుదల చేయటానికి గర్విస్తున్నాము - ఇది మునుపెన్నడూ లేని విధంగా శైలి, మన్నిక మరియు పనితీరు యొక్క శక్తివంతమైన సమ్మేళనం. ఇది దాని విభాగంలో అత్యంత సన్నని ఫోన్, అయినప్పటికీ దీర్ఘకాలిక మన్నిక కోసం నిర్మించబడింది, ముందు మరియు వెనుక రెండింటిలోనూ గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ రక్షణను కలిగి ఉంది, ఇది ఇప్పటివరకు అత్యంత కఠినమైన ఎం సిరీస్ ఫోన్‌గా నిలిచింది. మీరు ఫ్రంట్ హెచ్ డిఆర్ కెమెరాతో జ్ఞాపకాలను సంగ్రహిస్తున్నా లేదా అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలతో సృజనాత్మక అవకాశాలను అన్వేషిస్తున్నా, గెలాక్సీ ఎం56 5జి , దాని పవర్-ప్యాక్డ్ ఫీచర్లతో, స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడింది," అని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ డైరెక్టర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.